



# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

బుధవారం, సెప్టెంబరు 14, 2022

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 6 | వెల 4/-


# మనకు లక్ష కోట్ల నష్టం

కేంద్రం నిర్వాకం.. తెలంగాణకు నష్టం.. కష్టం.. బీజేపీ ప్రభుత్వం ఫెయిల్.. ఫెయిల్.. ఫెయిల్

రాష్ట్రాలను బలహీన పరచడమే కేంద్రం లక్ష్యం.. ఏకపక్షంగా ఎఫ్ఆర్బీఎం చట్టం సవరణ

పేరుకే పన్నుల్లో 41% వాటా.. ఇచ్చేది 29%.. తెలంగాణకు కేంద్రమిచ్చింది గుండుసున్నా

గణాంకాలతో సహా వివరణ ఇచ్చిన మంత్రి.. మాది స్పెండింగ్.. మీది పెండింగ్ ప్రభుత్వం

మేం పేదలకిస్తున్నం.. మీరు దోస్తులకిస్తున్నరు.. 'డేర్ టు డ్రీం' ఇదీ మా ప్రభుత్వ విధానం

మరో పోరాటానికి మళ్లీ సిద్ధమవుతున్నాం.. అసెంబ్లీలో చర్చలో మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, సెప్టెంబర్ : కేంద్రంలోని బీజేపీ విధానాల వల్ల తెలంగాణపై రూ.లక్ష కోట్ల ఆర్థిక భారం పడిందని ఆర్థిక మంత్రి టీ హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. రాష్ట్రాలను బలహీనపరిచేందుకు కేంద్రం కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నదని, అందులో భాగంగా ఏకపక్షంగా ఎఫ్ఆర్బీఎం చట్టాన్ని అమలుచేస్తున్నదని ధ్వజమెత్తారు. దేశ ఆర్థిక వ్యవస్థ నేడు ప్రమాదపుటంచులకు చేరుకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. 'ఎఫ్ఆర్బీఎం చట్టం అమలులో కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ వైఖరి- రాష్ట్ర ప్రగతిపై ప్రభావం' అనే అంశంపై ఉభయ సభల్లో మంగళవారం జరిగిన లఘుచర్చ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు కేంద్రంపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. కేంద్రం, రాష్ట్రాల రుణపరిమితిపై హై పవర్ ఇంటర్ గవర్నమెంటల్‌కమిటీ వేయాలని 15వ ఆర్థిక సంఘం సూచిస్తే, కేంద్రం పట్టించుకోలేదని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. అందుకు విరుద్ధంగా ఏకపక్షంగా ఎఫ్ఆర్బీఎం చట్టాన్ని సవరించిందని పేర్కొన్నారు. దీని అమలులోనూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నదని మండిపడ్డారు. రాష్ట్రాలను బలహీనపరచడమే లక్ష్యంగా కేంద్రం పనిచేస్తున్నదన్నారు. కార్పొరేషన్ల పేరిట కేంద్రం పెద్ద మొత్తంలో అప్పులు తీసుకొంటున్నప్పటికీ.. వాటిని రికవరీలో పెట్టడం లేదని, రాష్ట్రాలు ఆ తరహాలో తీసుకొనే రుణాలను మాత్రం రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో రికవరీ చేస్తమంటున్నదని తెలిపారు. కేం ద్ర ప్రభుత్వం 2017-18లో రూ.81 వేల కోట్లు, 2018-19 లో రూ.లక్షా 58 వేల కోట్ల ను రెవెన్యూ వ్యయం కోసం ఔటాఫ్ బడ్జెట్ అప్పులు తీసుకొనడాన్ని కాగ్ తప్పుపట్టిందని గుర్తుచేశారు. గత ఐదారేండ్లలో 6లక్షల కోట్లు కేంద్రం ఎఫ్ఆర్బీఎం బయట అప్పు తీసుకున్నదని వెల్లడించారు. కేంద్రానికి ఒక నీతి, రాష్ట్రాలకు ఒక నీతి అన్న చందంగా బీజేపీ సర్కారు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

## 15వ ఆర్థిక సంఘం సిఫారసులు అమలు చేయదు..

రాష్ట్రాలకు రుణ పరిమితితోపాటు నిధులు కూడా ఇవ్వాలని 15 ఆర్థిక సంఘం సూచించిందని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణకు 2020-21లో రూ.723 కోట్లు ప్రత్యేక గ్రాంటు ఇవ్వాలని, పౌష్టికాహారం కోసం రూ.171 కోట్లు, 2021-26 మధ్య స్టేట్ స్పెసిఫిక్ గ్రాంట్లు, సెంటర్ స్పెసిఫిక్ గ్రాంట్లు కింద రూ.5,374 కోట్లు మొత్తంగా 6,268 కోట్లు ఇవ్వాలని సిఫారసు చేసిందని గణాంకాలతో సహా వివరించారు. అంతకుముందు 14 వ ఆర్థిక సంఘం.. మిషన్ భగీరథకు రూ.19,205 కోట్లు, మిషన్ కాకతీయకు రూ.5వేల కోట్లు, ఇతరవాటికి రూ.817 కోట్లు ఇవ్వాలని సిఫారసు చేసిందని, కానీ కేంద్రం తెలంగాణకు ఇప్పటివరకు ఒక్క రూపాయి ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఆర్థిక సంఘం సిఫారసులను తుంగలో తొక్కడం దేశ చరిత్రలో ఇదే మొదటిసారన్నారు. 2014-15 సెంట్రల్ స్పాన్స ర్డ్ సీం కింద తెలంగాణకు ఇవ్వాల్సిన రూ.495 కోట్ల నిధులను ఏపీకి ఇచ్చారని, దీనిపై వందసార్లు ఉత్తరాలు రాసినా కేంద్రం స్పందించలేదని పేర్కొన్నారు.

## విఫలం.. విషం.. విద్వేషం

ఎనిమిదేండ్ల మోదీ పాలన సారాంశం అంతావిఫలం.. విషం.. విద్వేషమేనని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. దేశ ఆర్థిక వృద్ధి 8.2% నుంచి 5.3%కి పడిపోయిందని, ద్రవ్యోల్బణం అదుపు తప్పిందని, విదేశీ మార క ద్రవ్య నిలువలు అడుగంటిపోతున్నాయన్నారు. రూపాయి విలువ డాలర్‌కు రూ.80 కి పడిపోయి అంపశయ్యపైకి చేరిందన్నారు. దీని ప్రభావం దిగుమతులపై తీవ్రంగా ఉన్నదని, విదేశాల్లో చదువుకొనే విద్యార్థులు గతంలో కన్నా ఎక్కువ ఫీజులు చెల్లించాల్సి వస్తున్నదని చెప్పారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధర కనిష్ఠ స్థాయికి చేరుకొన్నా.. గ్యాస్, డీజిల్, పెట్రోల్, నిత్యావసరాల ధరలు రాకెట్ వేగాన్ని మించి ఆకాశానికి పరిగెడుతున్నాయని ఎద్దేవాచేశారు. గ్యాస్‌పొయ్యి మంటకన్నా.. గ్యాస్‌బండ మంటే ఎక్కువగా మండుతున్నదని చెప్పారు. ఏ ఇండెక్స్ చూసినా అధ్వాన్నంగా దేశం దిగజారిపోతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఏడు దశాబ్దాలకు ప్రజలు సమకూర్చుకొన్న ఆస్తులను అడ్డికి పావుశేరు చొప్పున అమ్మి పారేస్తున్నదని తెలిపారు. 8 ఏండ్లలో 23 పీఎస్‌యూలను అమ్మేశారని చెప్పారు. ఈ వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు విద్వేష రాజకీయాలతో ప్రజలను విభజిస్తున్నారని నిప్పులు చెరిగారు. చేసిన అభివృద్ధి ఏమీ లేకపోవడం వల్లే ఖబరస్తాన్ వర్సెస్ శాంసన్, రంజాన్ వర్సెస్ దీపావళి, 80 వర్సెస్ 20 అనే నినాదాలిస్తూ పబ్బం గడుపుకొంటున్నదని విమర్శించారు.



# కాంగ్రెస్‌ను గెలిపించండి.. ప్రజాస్వామ్యాన్ని బతికించండి

**మునుగోడు ప్రజలకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**పార్టీ ఫిరాయించిన వారిని గ్రామాల్లోకి రానివ్వవద్దు**

**30 మంది వీఆర్ఏలు చనిపోయినా స్పందన లేని సీఎం**

**17 నుంచి ప్రచారం.. 18 నుంచి గ్రామాల్లో పర్యటన: రేవంత్**

యాదాద్రి : 'మునుగోడు ప్రజల పాదాలకు నమస్కరించి అడుగుతున్నా. చేతులెత్తి దండం పెట్టి కోరుతున్నా. కాంగ్రెస్‌ను గెలిపించండి. ప్రజాస్వామ్యాన్ని బతికించండి' అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మునుగోడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన నేతలను గ్రామాల్లోకి రానివ్వవద్దని కోరారు. మంగళవారం రేవంత్ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామెరలో మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్, టీపీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, షబ్బీర్ అలీ తదితర సీనియర్ నేతలతో పాటు మునుగోడులోని పార్టీ నేతలు, కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం 4 గంటల నుంచి దాదాపు మూడు గంటల పాటు సమావేశం జరిగింది. అనంతరం రేవంత్ విలేకరులతో మాట్లాడారు. పాల్వాయి గోవర్ధన్ రెడ్డి 50 ఏళ్లు కాంగ్రెస్ కోసం పనిచేశారని, ఆయన కుమార్తె పాల్వాయి స్రవంతిని ఆశీర్వదించాలని కోరారు. పోరాటాల మునుగోడు గడ్డకు మిడతల దండు, నక్కల గుంపు వస్తున్నాయని, వాటికి ప్రజలు బుద్ధి చెప్పాలని బీజేపీ, టీఆర్ఎస్2లను ఉద్దేశించి పిలుపునిచ్చారు.

### వీఆర్ఏలు చనిపోతున్నా స్పందించరా

కాళేశ్వరం, మల్లన్నసాగర్ బాధితులకు ఎలాంటి ప్యాకేజీ ఇచ్చారో, మునుగోడు నియోజకవర్గంలోని చర్లగూడెం ప్రాజెక్టు బాధితులకు అదే ప్యాకేజీ ఇవ్వాలని రేవంత్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. తెలంగాణకు ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, వాటిని బీజేపీ గుజరాత్‌కు తరలిస్తోందని ఆరోపించారు. నలభై రోజుల్లో దాదాపు ముప్పై మంది వీఆర్ఏలు చనిపోయారని, ఇంత మంది చనిపోతున్నా సీఎం కేసీఆర్ వీఆర్ఏలతో కనీసం చర్చలైనా జరపలేదని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రధానిని ఫాసిస్టు అంటారా? ప్రజా సంగ్రామ యాత్రలో బండి సంజయ్



హైదరాబాద్ : శాసనసభ వేదికగా మోదీని ఫాసిస్టు ప్రధాని అని అన్న సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని డిమాండ్ చేశారు. మోదీని, కేంద్రాన్ని తిట్టడానికే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించారు తప్ప, సమస్యలపై చర్చించలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎన్నికల హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. హామీలను అమలు చేయని వాళ్లను మరమనిషి అనడం తప్పా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారని ఒక బీజేపీ ఎమ్మెల్యేను జైలుకు పంపించారని, ఇప్పుడు మరో ఎమ్మెల్యేను సభ నుంచి బయటకు పంపించారని మండిపడ్డారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో ఏ బిల్లుపై అయినా చర్చ జరిగాకే పాస్ అవుతుందని, కానీ రాష్ట్ర అసెంబ్లీలో మాత్రం చర్చలేకుండానే రాత్రికిరాత్రి పంచాయితీరాజ్ బిల్లు పాస్ చేశారని విమర్శించారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి వచ్చిన వీఆర్ఏలపై లాఠీచార్జ్ చేసి, కాళ్లు విరగ్గొట్టడం దారుణమన్నారు. వీఆర్‌లకు బీజేపీ అండగా ఉంటుందని చెప్పారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అసెంబ్లీని రద్దు చేస్తే రాష్ట్రపతి పాలన పెడతారని బిహార్ సీఎం నితీశ్ కుమార్ చెప్తేనే.. కేసీఆర్ నిర్ణయాన్ని మార్చుకున్నారని సంజయ్ పేర్కొన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడతామని కేంద్రం ఎక్కడా చెప్పలేదని, మునుగోడు ఎన్నిక నేపథ్యంలో కేసీఆర్ అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేదని, వారు ధర్నాలు చేస్తే రాష్ట్రంలో దుర్భర పరిస్థితులు ఏర్పడతాయని.. నెపం కేంద్రంపై నెట్టి ఉద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# సస్పెన్షన్ వేటు

**సభ ప్రారంభం కాగానే టార్గెట్ చేసిన టీఆర్ఎస్**

**'మూడ్ ఆఫ్ ది హౌస్'ను అర్థం చేసుకొని క్షమాపణ చెప్పాలని ఈటలకు సూచించిన స్పీకర్ పోచారం**

**వివరణ ఇచ్చేలోపే రాజేందర్‌పై సస్పెన్షన్ వేటు**

**పోలీసు వాహనంలో ఇంటికి తరలింపు**



హైదరాబాద్ : బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను శాసనసభ నుంచి మరోసారి సస్పెండ్ చేశారు. మంగళవారం మూడోరోజు సభకు హాజరైన కొద్దిసేపటికే ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. గత సమావేశాల సందర్భంగా కూడా ఆయనను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాగా, సభ బయట స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిని మరమనిషి అని సంబోధించి అవమానపరిచారంటూ మంగళవారం అధికార పక్షం శాసనసభలో ఈటలను టార్గెట్ చేసింది. ఆయనను సభ నుంచి బహిష్కరించాలంటూ అధికార పక్షానికి చెందిన సభ్యులు నినాదాలతో సభను హోరెత్తించారు. ఉదయం 10 గంటలకు శాసనసభ ప్రారంభం కాగానే ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ఈ అంశాన్ని లేవనెత్తారు. ఈటల రాజేందర్ ఈ నెల 6న సభ బయట స్పీకర్‌ను ఉద్దేశించి అమర్యాదగా, అహంకారంతో మాట్లాడారని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.


# ఆహ్వానం

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ పత్రికలో పనిచేయడానికి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు కావలెను. ఉమ్మడి జిల్లా కేంద్రాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ల నియామకం జరుగుతుంది. అనుభవం, అర్హత బట్టి వేతనం ఉంటుంది. మండల కేంద్రాలలో పనిచేయడానికి కంట్రీ బ్యూటర్లు కావలెను. ఆసక్తి ఉన్నవారు.

సంప్రదించండి

ఉప్పల వెంకటేష్, నెట్ వర్క్ ఇంచార్జీ

9199492224 50

## మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది



వార్త మిర్రర్ న్యూస్ కడ్తల్ : కడ్తల్ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో మురళీకృష్ణ ని శేఖర్ నేత వైఎస్సార్ టిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యములో సాయినోని చెరువు కాలువ నుండి తెలకపల్లి పెద్ద చెరువు వరకు చెట్లు పూడిక తీత



నాగర్ కర్నూల్ జిల్లా, తెలకపల్లి వార్త మిర్రర్ : తెలకపల్లి మండల కేంద్రములో సాయి నోని చెరువు కాలువ లో చెట్లు పూడిక తీయాలని గ్రామసభలో కాలువ ప్రకన ఉన్న ఇల్లు వాలు కొరడముతో గ్రామ డీపీటీ సర్పంచ్ ఆర్ కృష్ణ గారు చోరువ తీసుకొని ఈరోజు చెట్లు పూడికతీత కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ కార్యకమములో డీపీటీ సర్పంచ్ ఆర్ కృష్ణ యూత్ కె .మల్లేష్ కె.ఎలస్వామి కె.రాజేష్ ఆర్ .బాబాన్న బీ .మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు. పద్మశాలీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు

### మునుగోడు నియోజకవర్గ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు: దోర్నాల గజేందర్



యాదాద్రి వార్త మిర్రర్ : మునుగోడు నియోజకవర్గంలో పద్మశాలి ఓట్లు దాదాపుగా 35 వేలు పై చిలుకు ఉన్నాయి. ఇట్టి విషయాన్ని అధిష్టానం దృష్టిలో పెట్టుకొని పద్మశాలిలకు మునుగోడు బై ఎలక్షన్స్ లో టికెట్ ఇవ్వకుండా కాలయాపన చేస్తూ కనీసం మునుగోడు నియోజకవర్గానికి సంబంధించిన నాయకులకు పద్మశాలి కార్పొరేషన్ పదవి కూడా ఇవ్వకుండా మా పద్మశాలియులని ఓట్లు వేసే యంత్రాలు లాగానే చూస్తున్నారు స్థానిక మంత్రివర్యులు కూడా మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు బడుగు బలహీన వర్గాల ఓటర్లందరూ అయోమయో పరిస్థితిలో పడే ప్రమాదం ఉన్నది .. కావున ఇట్టి విషయాన్ని అధిష్టానం గ్రహించి మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ గెలవాలంటే పద్మశాలి ఓట్లు ప్రాధాన్యత ఉంది కాబట్టి అధిష్టానం గుర్తించి పద్మశాలి ఓట్లను కాపాడుకొని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ ఓట్లతో గగెలిపించుకుంటాం.





## బహుజన ముసుగులో ఉన్న బహుజన శత్రువు తీన్మార్ మల్లన్న

### తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన టిఆర్ఎస్ నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ మునుగోడు గడ్డమీద గౌడ జాతిని ఆత్మగౌరవం దెబ్బతీయాలని ఉద్దేశంతో మంత్రి శ్రీనివాస్ గౌడ్ పై చేసిన వాక్యాలను ఖండిస్తున్నాం బహుజన ముసుగులో ఉన్న బహుజన శత్రువు తీన్మార్ మల్లన్న అని అన్నారు తీన్మార్ మల్లన్న తక్షణమే అరెస్టు చేయాలి. డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యువజన సంఘం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## ఒక్క రోడ్డు వేయడానికి ఎన్ని సంవత్సరాలు ఎన్ని వినతులు ఇవ్వాలి : సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేశ్

వార్త మిర్రర్ సెప్టెంబర్ 13 గాజులరామరం డివిజన్ రావినారాయణ రెడ్డి నగర్లో 2018 లో వచ్చిన వరదలకు కొట్టిపోతే అప్పటి నుండి ప్రజలు,సీపీఐ తరపున ధర్నాలు,వినతులు ఇస్తుంటే ఇప్పటివరకు చేయకపోవడం చూస్తుంటే మీకు వినతులు ఇచ్చి ఏమి లాభమని సీపీఐ మండల కార్యదర్శి ఉమా మహేష్ గాజులరామరం డివిజన్ డిప్యూటీ కమిషనర్ గారిని అడగడం జరిగింది. ఈ సందర్భంగా వారు సమాధానమిస్తూ మేము ప్రొపొసల్స్ పంపించాము కానీ సంక్షన్ కాలేదు అని అన్నారు. మరో సారి ప్రొపొసల్స్ పంపించి చేస్తామని అన్నారు. కనీసం మరమ్మతులు కూడా చేయకపోవడం దారుణమని వెంటనే చెయ్యకపోతే నిరసన చేస్తామని హెచ్చరించారు. స్థానిక బస్తి వాసులు శ్రీనివాస్, కుమార్,దుర్గ, లక్ష్మీలతో పాటు తదితరులు హాజరయ్యారు.

## SC ST విద్యార్థులతో సమానంగా BC విద్యార్థులకు పోలీస్ వ్రాతపరీక్షలో అర్హాత మార్కులు తగ్గించాలి

### బీసీ రాజ్యాధికార సాధన సమితి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ బద్దుల మురళి యాదవ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవలి కాలంలో పోలీస్ వ్రాత పరీక్షల్లో, OC విద్యార్థులకు కట్ఆఫ్ మార్కులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది,ప్రభుత్వ నిర్ణయన్ని వ్యతిరేకిస్తూ BC, సంఘాలు, SC,ST, సంఘాలు ఖండించాయి, దానితో ముఖ్యమంత్రి కేసీఆర్ గారు నిన్న అసెంబ్లీలో SC,STలు అడుగుతున్నారు కాబట్టి వారికి తగ్గిస్తాం అంటే, బీసీ అడుగలేద, అడగకున్న తగ్గించాలే అనే సోయి ముఖ్యమంత్రికి లేదా ప్రభుత్యనికి లేదా అంటే బీసీ పిల్లలకు పోలీస్ కొలువులు రావడం ఇష్టం లేదా ముఖ్యమంత్రి కేసీఆర్ కి తెలంగాణ రాష్ట్ర సమితి, తెలంగాణ ప్రభుత్యనికి బీసీల ఓట్లు వద్దని అర్థమా? తెలంగాణ పోలీస్ ఉద్యోగ ప్రవేశ పరీక్ష వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, SC,ST, విద్యార్థులకు సమానంగా బీసీవిద్యార్థులకు కట్ఆఫ్ మర్క్స్ ను ప్రకటించకుండా ఉంటే TRSకు మునుగోడు ఉప ఎన్నికల్లో పతనం తప్పదు, అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వన్నీ హెచ్చరించారు.

# తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపి అధికారంలోకి రావాలి

### మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు పెద్ద కురుమ వర్పరీ నరసయ్య రజక సంఘం నాయకులు ఖమ్మం పల్లి శ్రీ రాములు సురేష్ గౌడ సంఘం నాయకులు వట్టి నరేష మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగారి సమక్షంలో బిజెపిలో చేరారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బిక్షమయ్య గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన అంతం అందించేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారన్నారు రానున్నది రామరాజ్యమని బిజెపి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు బిజెపి అధికారంలోకి వస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో బహదూర్ పెట్ మాజీ సర్పంచ్ జంపాల దశరథ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పొట్టి పెల్లి రామాపురం శ్రీనివాస్ కోరుతూరి రాములు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## హైదరాబాద్ నుండి అయో

### మహా పాదయాత్ర 30 రోజుల్లో 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న రాష్ట్ర సగర యువజన ప్రధాన కార్యదర్శి మార్క సురేష్

యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సగరుల ఐక్యత తో కలిసి ఉండాలని హైదరాబాద్ నుంచి అయోధ్య వరకు 41 రోజు పాదయాత్రలో భాగంగా నేటికీ 30 రోజు నేటితో 1000 కిలోమీటర్లు పాదయాత్ర సాగినట్టు తెలిపారు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో మార్గవ ప్రాంతంలో వర్షంలో కూడా మహా పాదయాత్రను కొనసాగిస్తున్న. మర్క సురేష్ ని. తెలంగాణ సగర యువజన సంఘం సగర్వంగా అభినందిస్తుంది సురేష్ ఆయురారోగ్యాలతో పాదయాత్ర కొనసాగాలని మా సగర ప్రజల శ్రీరాముని ఆశీస్సులతో శక్తిగా లభించాలని సగర యువజన సంఘం నాయకులు సందుపట్ల రామ్ సాగర్ యువజన సంఘం నాయకులు కోరుకుంటున్నారు

## క్రీడాకారునికి క్రికెట్ కిట్టు అందజేత రేగొండ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి



రేగొండ : వార్త మిర్రర్ : రేగొండ మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన పసుల రాజు హైదరాబాద్ లో జరిగే 6వ నేషనల్ డెఫ్ క్రికెట్ ఛాంపియన్ షిఫ్ కోసం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రేగొండ సర్పంచ్ ఏడు నూతల నీశ్రీధర్ రెడ్డి క్రీడాకారిణి అభినందించి క్రికెట్ బ్యాట్ అందజేసి. మండలానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెండ్యాల రాజు, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మోతుకు పెల్లి బుచ్చిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గన్ రెడ్డి రెడ్డి లింగారెడ్డి, చల్ల విక్రమ్, శ్యామల నరేందర్ రెడ్డి, కడవని రాకేష్, మల్లేష్, కూరాకుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిట్లం సామాజిక కార్యకర్తను సన్మానించిన రాష్ట్ర గవర్నర్



వార్త మిర్రర్ పిట్లం : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త సంఘ సేవకుడు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ మంగళవారం నాడు హైదరాబాదులోని రాజ్ భవన్ కార్యాలయంలో యాదగిరిని శాలువాతో సన్మానించారు. సోమవారం నాడు యాదగిరి పుట్టినరోజు సందర్భంగా 12 మంది టీబీ పేషెంట్లకు ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యం యాదగిరి పంపిణీ చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర గవర్నర్ రాజభవన్ సిబ్బందితో యాదగిరికి ఫోను చేసి హైదరాబాదు రాజబాబుకి మంగళవారం నాడు రావాలని ఫోన్ ద్వారా పిలుపు వచ్చిందని యాదగిరి తెలిపారు. మంగళవారం నాడు రాజ్ భవన్ లో గవర్నర్ యాదగిరిని ప్రశంసిస్తూ శాలువాతో సన్మానించారు. యాదగిరి కరోనా సమయంలో కరోనా బాధితులకు నేను తోడు ఉన్నానని భరోసా ఇస్తూ కరోనా బాధితులకు ఆర్థికంగా మరియు మందులు అందజేశారు. ప్రతి పండుగలకు మండలములో బీదవారికి తనకు తోచినంత సహాయాన్ని అందజేస్తూ ప్రతి ఒక్కరి మన్నలను పొందుతున్నాడు. రాజభవన్ లో గవర్నర్ తనను సన్మానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వీఆర్ఏల పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చెయ్యాలి

### తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్



హైదరాబాద్ వార్త మిర్రర్ : ఇందిరా పార్క్ వద్ద వి ఆర్ ఏ లు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి మద్దతు తెలిపేందుకు వెళ్లిన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ని అక్రమంగా అరెస్టు చేసిన పోలీసులు గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అసెంబ్లీ సాక్షిగా మూడు సార్లు ఇచ్చిన హామీ ప్రకారం వీఆర్ఏ ల పే – స్కేల్ జీవోను వెంటనే విడుదల చెయ్యాలని మరియు అర్హులైన వీఆర్ఏ లకు పదోన్నతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఎన్ ఎస్ యు ఐ పక్షాన తాము శాంతియుతంగా వీఆర్ఏ లకు మద్దతు తెలిపేందుకు వస్తే నగరమంతా పోలీసులను మోహరించి అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని,అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను సైతం తుంగలో తొక్కిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదని,గత నెల రోజుల నుండి న్యాయం కోసం 27 మంది వీఆర్ఏ లు ఆత్మబలిదానం చేసుకున్న కూడా ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదని,ఇప్పటికైనా ప్రభుత్వం వారి న్యాయపరమైన డిమాండ్లను అంగీకరించాలని వెంకట్ డిమాండ్ చేసారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్వామి, ఎన్ ఎస్ యు ఐ హైదరాబాద్ అధ్యక్షుడు అభిజిత్ యాదవ్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు విధుర్,శివ రామకృష్ణ,నంద, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి



దేవరకొండ సెప్టెంబర్ 13 వార్త మిర్రర్ : దేవరకొండ సిపిఐ కార్యాలయంలో పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో మంగళవారం నాడు నియోజకవర్గ కౌన్సిల్ సమావేశానికి హాజరైన సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.,భూమి కోసం, భుక్తి కోసం, వేట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వానికి వ్యతిరేకంగా బందుకూలు చేతబట్టి తెలంగాణ సాయుధ పోరాటం చేసిన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి మగ్ధూ%శీ% మోహియుద్దీన్,దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటం చేసి సుమారు 4500 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారు 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం నవాబులు బ్రిటిష్ వారి ఆధ్వర్యంలో ఉన్నప్పుడు తెలంగాణ సాయుధ పోరాటం చేసి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత్లో విలీనం చేసి నిజాం నవాబులు వెళ్లిపోవడం జరిగిందని తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాల భూమిని పంచి 3000 గ్రామాలకు విముక్తి కల్పించిది కమ్యూనిస్టులని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హిందూవులకు, ముస్లింలకు జరిగిన పోరాటంగా వక్రీకరిస్తూ ప్రచారం చేయడం సిగ్గుచేటు అని ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటం చేసినప్పుడు ఈ మతోన్మాద బిజెపి నాయకులు ఎక్కడ ఉన్నారని అడుగుతున్నాం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగితే ప్రభుత్వమే అధికారికంగా తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం నిర్వహిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ మాట నిలబెట్టువాలని సాయుధ పోరాట పటిమను పాఠ్య పుస్తకాలలో చేర్పించాలని సిపిఐగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ.,తెలంగాణ సాయుధ పోరాటాల వారోత్సవాలను జయప్రదం చేయాలని ఈనెల 15న దేవరకొండ నియోజకవర్గం లో జరిగే బైక్ ర్యాలీని మరియు 16న నల్లగొండలో జరిగే సభను 17న హైదరాబాదులో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో జరిగే సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభను పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ నాయక్,, కౌన్సిల్ సభ్యులు తుంబుచ్చిరెడ్డి, ఎస్ కనకాచారి, పోలే వెంకటయ్య,కుంభం జయరాములు, ఉప్పు నుంతల వెంకటయ్య,యాసాని పాండురంగారెడ్డి, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, దేపా సుదర్శన్ రెడ్డి ,జూలూరు వెంకట్రాములు, నూనె వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పారశాల విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేసినా కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్, వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డి

వార్త మిర్రర్ సెప్టెంబర్13 మేడ్చల్ జిల్లా తెరాస పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు దాతల సహకారంతో రూపొందించిన నోటు పుస్తకాలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థుకు అందజేసేందుకు శ్రీకారం చుట్టారు. ఈనేపథ్యంలో ఈరోజు కుత్బుల్లాపూర్ సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి సంజయ్ గాంధీ నగర్ లోని ప్రాథమిక పాఠశాల విద్యరులకు స్థానిక కార్పొరేటర్ బి. విజయ్ శేఖర్ గౌడ్ వార్డు మెంబర్ భాస్కర్ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, రాములు, నేతలు అంజి ముదిరాజ్, నర్సింహారెడ్డి, వెంకట్ ముదిరాజ్, మల్లేష్, వీరయ్య, వెంకట్, హఫీజ్, తెరాస శ్రేణులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, వార్త మిర్రర్: మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సుతో చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలోని గంట వెంకటయ్య, గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వచ్చిన 1,10,000 రూపాయల చెక్కును. చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా గంట వెంకటయ్య, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఎంపీటీసీ మందుల శ్రీశైలం, భాజపా నాయకులు దూడల బిక్షం గౌడ్, ఉబ్బు వెంకటయ్య, మోగుదాల రమేష్ గౌడ్, గంగాపురం గంగాధర్, రథరపు సత్తయ్య, మిర్యాల రవి, ఉడుగు వెంకటేశం గౌడ్, ఊడుగు యాదయ్య, బత్తుల జంగయ్య, ఆర్థ వెంకటరెడ్డి, దిండు భాస్కర్, చింతకింది కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కరంటు సక్రమంగా అమలు చేసి బిల్లులు ప్రభుత్వమే కట్టాలి: టీఆర్ఆర్ఎస్

### ప్రభుత్వం రజక బంధు ప్రకటించాలి
### ఎస్సీ జాభితాలో చేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్
### రాష్ట్ర వ్యాప్తంగా 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలి

వార్త మిర్రర్ సెప్టెంబర్ 13 సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహం నందు 13-9-2022 తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రజక కులస్తులకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని అదేవిధంగా ఉచిత కరంటును సక్రమంగా ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక కోరారు. భారతదేశంలో 17 రాష్ట్రాలలో రజక కులస్తులు ఎస్సీలుగా ఉండటంచే రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా పురోగతి చెందుతున్నారని తెలంగాణ రాష్ట్రంలో రజకులు ఓబీసీలుగా ఉండటంచే అన్ని విధాలుగా నష్టపోతున్నారని రాష్ట్ర ముఖ్యసలహాదారులు నడిమింటి శ్రీనివాస్ ఆవేదనను వ్యక్తం చేసారు. కావున తక్షణమే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వారు డిమాండ్ చేసారు. హుజురాబాద్ ఎలక్షన్ లో దళిత బంధును ప్రభుత్వం ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ అదేవిధంగా రజక బంధు ప్రకటించి బీద రజక కులస్తులను ఆదుకోవాలని జిల్లా అధ్యక్షులు గూడెపు నాగలింగం ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి. వడ్లనపు సత్యనారాయణ, హుజుర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు తాతరాజు రామలింగం ,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ఉల్లెందుల వెంకటేశ్వర్లు, ఘనపవరం గ్రామ అధ్యక్షులు ఆత్కూరి రామకోటయ్య ,ఉపాధ్యక్షులు గూడెపు వెంకటేశ్వర్లు, గూడెపు లక్ష్మీనర్సయ్య,, యు.వెంకటేశ్వర్లు, యు.సీతరాములు ,బోతరాజు రాము ,టి.గవస్కర్ ,పి.ముత్యయ్య ,కె.అంజయ్య, ఎన్.గోపి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ రాతపరీక్షలో బిసి విద్యార్థులకు కట్ ఆఫ్ మార్కులు తగ్గించాలి

**బీసీ రాజ్యాధికార సాధన సమితి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ :బద్దుల మురళి కృష్ణ యాదవ్**



యాదాద్రి, వార్త మిర్రర్ : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పోలీస్ వ్రాత పరీక్షల్లో ఓసి విద్యార్థులకు కట్ఆఫ్ మార్కులు తగ్గించడంతో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిసి, ఎస్సీ ,ఎస్ టి సంఘాలు తీవ్రంగా ఖండించాయి. వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో సమావేశాలలో ఎస్సీ, ఎస్టీలు అడుగుతున్నారు కాబట్టి వారికి మార్కులు తగ్గిస్తామని చెప్పడం బీసీ లను విస్మరించి నట్లేనని బీసీ రాజ్యాధికార సాధన సమితి మునుగోడు నియోజకవర్గం కన్వీనర్ బద్దుల మురళి కృష్ణ యాదవ్ పేర్కొన్నారు. సీఎం మాట్లాడుతూ ఓసీలు, ఎస్సీ, ఎస్టీలు అడిగారు కాబట్టి కటాఫ్ మార్కులు తగ్గించామని చెప్పడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూడడం అధికార పార్టీకి పరిపాటిగా మారింది అన్నారు. అడిగితేనే బీసీలకు కట్ ఆఫ్ మార్కులు తగ్గిస్తానని చెప్పడం సీఎం కెసిఆర్ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సమానంగా బీసీలకు కూడా కట్ ఆఫ్ మార్క్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీకి తగిన బుద్ధి చెప్తామని పేర్కొన్నారు.

# సగర జాతి శ్రేయస్సు కొరకు మహా పాదయాత్రలో 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న మార్గ సురేష్ కు అభినందనలు

**రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు పెద్ద బుద్దుల సతీష్ సాగర్ కోశాధికారి సందుపట్ల రామ్ సాగర్**



యాదాద్రి వార్త మిర్రర్ : అయోధ్య మహా పాదయాత్ర లో బాగంగా 1000 కి.మీ దాటిన మర్క సురేష్ సాగర్ సగర జాతి శ్రేయస్సు కోసం హైదరాబాద్ నుండి అయోధ్య నగరం వరకు కాలినడకన బయలుదేరి ఎండా, వానలను లెక్క చేయకుండా చలికి తట్టుకుంటూ 1000 కిలోమీటర్లు పూర్తి చేయడం మహాదాద్భుతం. మహా పాదయాత్రలో భాగంగా సగర జాతి ముద్దు బిడ్డ"తెలంగాణా సగర యువజన సంఘం" రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మర్క సురేష్ సాగర్ ఈరోజు 30 వ రోజు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని రేవ పట్టణం నుండి మన్ గవా వరకు కాలినడకను కొనసాగిస్తూ 1000 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి తెలంగాణ సగర యువజన సంఘం. తరపున ప్రత్యేక అభినందింనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అయోధ్య శ్రీరామచంద్ర ప్రభువు కృపా కటాక్షం తో ఎటువంటి ఆటంకం కలగకుండా అయోధ్య మహాపాదయాత్ర ను పూర్తి చేయాలని ఆ భగవంతుని వేడుకుంటున్నట్లు ప్రకటించి వారికి సంఘీభావం ప్రకటించి అయోధ్య నగరం లో వారితో కలిసి శ్రీరామ చంద్ర భగవాన్ దర్శనం చేసుకుంటామని ప్రకటించిన తెలంగాణ సగర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్, రాష్ట్ర యువజన సంఘం కోశాధికారి సందుపట్ల రాము సాగర్, సాయి గణేష్ సాగర్, మహేందర్ సాగర్, నరేందర్ సాగర్ మరియు కార్యవర్గ సభ్యులు

## కామ్రేడ్.లడె లింగయ్య స్మారక స్థూపంను ఆవిష్కరించిన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

చిట్యాల వార్తా మిర్రర్: చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామంలో నిర్మించిన కా,లడె లింగయ్య స్మారక స్థూపంను సీతారాములు ఆవిష్కరించి మాట్లాడారు.నిజాం పేరుతో ఆనాడు గ్రామాల్లో ఆయన అనుచరులు గా ఉన్న రజాకారు మూకలు, దొరలు, భూస్వాముల అరాచకాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు లు ప్రాణ త్యాగాలు చేశారని చెప్పారు.భూమి, భుక్తి, విముక్తి కోసం జరిపిన మహత్తర సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లిం మతాల మధ్య జరిగిన ఘర్షణలు చిత్రీకరించటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించారు.కడవరకు కమ్యూనిస్టు గా జీవించి తమ కుటుంబాన్ని ఎన్ని ఇబ్బందులు వచ్చినా జెండా వదలవద్దని చెప్పిన లడే లింగయ్య నిజమైన కమ్యూనిస్టు అని కొనియాడారు.ఆరెగూడెం, పెద్ద కాపర్తి గ్రామాలలో పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తులా కృషి చేసిన లింగయ్య సేవలు మరువలేనివని అన్నారు. లింగయ్య స్మారక స్థూపంను నిర్మించిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.ముందుగా సిపిఎం జెండాను ఎగురవేసి, నూతనంగా ఏర్పాటు చేసిన కా, లింగయ్య స్మారక స్థూపంను సీతారాములు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కార్యదర్శిలు అరూరి శ్రీను,అవిశెట్టి శంకరయ్య, జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు లడే రాములు,ఐతరాజు నర్సింహ,రుద్రారపు పెద్దులు,టి ఆర్ యస్



నాయకులు అరూరి స్వామి,జానయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు పేర్వారం రాములు,లడే శేఖర్,లడే శ్రీను, నంద్యాల శ్రీను,యం డి ఖలీల్, అంజయ్య,పంది నరేష్, జోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న జోడో పాదయాత్రకు ప్రజలు నీరాజనం పడుతున్నారు: మాణిక్యం ఠాగూర్

**కాంగ్రెస్ పార్టీలో ఉండి రాజగోపాల్ రెడ్డి పార్టీకి ఏం న్యాయం చేశాడో చెప్పాలి: పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి**



చౌటుప్పల్,వార్త మిర్రర్: మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి తెరాసా,బీజేపీ పార్టీ లకు బుద్ధి చెబుతుందని దిని కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఏఐసిసి కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని దామెర గ్రామ శివారులో బాలాజీ ఫంక్షన్ హాల్ లో మునుగోడు నియోజకవర్గ బూత్ సాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్య ఠాగూర్ పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్యం ఠాగూర్ మాట్లాడుతూ. రాహుల్ గాంధీ చేపట్టిన జోడో పాదయాత్ర దేశాన్ని పరిపాలిస్తున్న మహమ్మారి మతోన్మాద బిజెపిని గద్దెనించటానికి చేస్తున్న మహా యజ్ఞం లాంటిదన్నారు. జూడో పాదయాత్రకు దేశమంతా ప్రజలు నీరాజనం పలుకుతున్నారన్నారు. దేశంలో బడుగు బలహీన ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలనలో బతకలేని స్థితికి వచ్చిందన్నారు. గ్యాస్, పెట్రోల్ డీజిల్, ధరలు పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారన్నారు. అలాంటి మతోన్మాద బిజెపి పార్టీలో చేరడానికి స్వాతంత్ర ఉద్యమం నుండి పుట్టిన కాంగ్రెస్ పార్టీని వీడి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అటు పార్టీని ఇటు మునుగోడు ప్రజలను మోసం చేశారన్నారు. మునుగోడు గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డ లాంటిదని మునుగోడు గడ్డపై పుట్టిన ఆడపడుచు పాల్వాయి స్రవంతి ని ప్రజలందరూ ఆదరించాలని హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని ప్రతి ఒక్క మండలానికి సీనియర్ నాయకులను ఇంఛార్జి లుగా వేశామని పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి అన్నారు.మాజి ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ లో వుండి పార్టీకి ఏం




న్యాయం చేశాడో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సమాధానం చెప్పాలన్నారు.రాజీనామా చేసి అభి వృది కోసం పోటీ చేస్తా అంటే మళ్ళీ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఇచ్చే వాళ్ళం కదా అని ప్రశ్నించారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు నియోజకవర్గంలో అంగట్లో సరుకులుగా ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేది కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాది రాళ్లని కార్యకర్తల బలం తోటే మునుగోడు గడ్డలపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురుతుందని దీమా వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రతి ఒక్క గడప గడపకు వెళ్లి ప్రజలను చైతన్య పరచాలని పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలని టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ప్రజలపై ఎన్ని భారాలు మోపుతున్నారో ప్రజలకు వివరించాలన్నారు. మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడానికి బూతు స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని విజయపథంలో నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దామోదర రాజనర్సింహ షబ్బీర్ అలీ, గీతారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం అభ్యర్థి పాల్వాయి స్రవంతి, రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, కైలాష్ నేత, పల్లె రవికుమార్, డిసిసి కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, మాజీ జిల్లా కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, జిల్లా నాయకులు బోయ రామచంద్రం, లందగిరి భీమయ్య, ఊదరి శ్యామ్ సుందర్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం పిసిసి అధ్యక్షులు అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరినీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# మునుగోడు ఆడబిడ్డనైన నన్ను ఆశీర్వదించండి

**పాల్వాయి స్రవంతి**

**టిఆర్ఎస్, బిజెపి, మునుగోడును రాజకీయ క్రీడగా మార్చారు**

**టిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ఓటర్లు తిప్పి కొట్టాలి**



చౌటుప్పల్, వార్త మిర్రర్: పాల్వాయి గోవర్ధన్ రెడ్డి కూతురుగా మునుగోడు ఆడబిడ్డగా మునుగోడు ఎన్నికల బరిలో కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న నన్ను ఆశీర్వదించాలని హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పాల్వాయి స్రవంతి చౌటుప్పల్ మండల కేంద్రంలో కాలినడకన తిరుగుతూ ఓటర్ల ను అభ్యర్థించారు. మంగళవారం చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామ శివారులో ఉన్న ఆందోల్ మైసమ్మ దేవస్థానం ను మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి సందర్శించి అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం చౌటుప్పల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చాకలి ఐలమ్మ, సర్దార్ సర్వాయి పాపన్న, విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.



అనంతరం మండల కేంద్రంలో ఓటర్లతో మమేకమై మునుగోడు ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ టిఆర్ఎస్, బిజెపి రెండు పార్టీలు కుమ్మక్కై మునుగోడు లో ఉపఎన్నికకు తెర లేపారని మునుగోడును రాజకీయ క్రీడాగా మార్చారన్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీ లు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి డబ్బు ,అధికార దాహం చూపించిన ఓటర్లు తిప్పికొట్టాలని అన్నారు. మునుగోడు లో అభివృద్ధి తన నాన్నగారైన పాల్వాయి గోవర్ధన్ రెడ్డి హయాంలోనే అభివృధి చేశాడని తన కూతురుగా మునుగోడు ఆడబిడ్డగా మి ముందుకు వస్తున్నానని తనను ఆశీర్వదించాలని కోరారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వస్తాడని,తనని వెళ్లి కలిశానని తనతో ప్రచారం కి వస్తానని తెలియజేశారన్నారు. మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరోసారి నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, సుర్వి నరసింహ గౌడ్, జిల్లా నాయకులు బోయ రామచంద్రం, లందగిరి భీమయ్య, ఊదరి శ్యామ్ సుందర్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలి: డిపో మేనేజర్ డి.హరి

చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండల కేంద్రంలో మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమ దిల్ సుఖ్ నగర్ డిపో మేనేజర్ డి.హరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చౌటుప్పల్ సబ్ ఇన్స్పెక్టర్ బి సైదులు, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు,ఆలే నాగరాజు, కొయ్యడ సైదులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎం డి.హరి మాట్లాడుతూ ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలని ఆర్టీసీ సమస్త అభివృద్ధికి తోడ్పడాలని ప్రయాణికులను కోరారు. ముఖ్యంగా ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులు వారి యొక్క అమూల్యమైన సలహాలు సూచనలు ఫిర్యాదులు ఇవ్వాలని ప్రయాణికులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ వేదవతి, సిబ్బంది రవీందర్ రామచంద్రం, రసూల్, యాదయ్య, శ్రీనివాస్, మరియు ప్రయాణికులు పాల్గొన్నారు.

## బతుకమ్మతో జాతిని జాగృతం చేసిన కల్వకుంట్ల కవిత కరోనా నుంచి త్వరగా కోలుకోవాలి

### టిఆర్ఎస్ నేత. నీళ్ల లింగస్వామి గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ జాగృతి ద్వారా బతుకమ్మతో యావత్ తెలంగాణని జాగ్రత్తపరిచిన కల్వకుంట్ల కవిత స్వల్ప కరోనా లక్షణాలు ఉన్నందున కరోనా మహమ్మారి నుంచి త్వరగా కోలుకోవాలని. రాచకొండ శంభు శివేశ్వర శివాలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన. టిఆర్ఎస్ నాయకులు నీళ్ల లింగస్వామి గౌడ్



## రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భీమాంజనేయ స్వామి దేవాలయం నిర్మాణం

వార్త మిర్రర్ చౌదరి పల్లి : 5కోట్ల రూపాయల తన సొంత నిధులతో నిర్మిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ శ్రీ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ,పరిగి నియోజకవర్గం చౌదరిపల్లి గ్రామంలోని బల భీమాఆంజనేయ స్వామి దేవాలయం. నిర్మిస్తున్నారు ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి తన శ్రేయోభిలాషులు తో కలసి దేవాలయాన్ని సందర్శించడం జరిగింది . తదుపరి అనంతరం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు ఆర్థిక భరోసా కల్పించారు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. వెల్దండ మండలం పోచమ్మ గడ్డ తండాకు చెందిన మార్కి అనే మహిళ గత కొంత కాలంగా కిడ్నీ సంబంధ వ్యాధితో బాధపడుతుంది. ఆర్థిక పరిస్థితులు సహకరించక మెరుగైన చికిత్స చేయించుకునే పరిస్థితులు లేకపోవడంతో దాతల సహకారం కోసం ఎదురు చూస్తున్న తరుణంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు గురించి తెలుసుకున్న రాఘవేంద్ర రెడ్డి సర్పంచ్ వరలక్ష్మి పంతుల నాయక్ ద్వారా పదివేల రూపాయలు. అందజేశారు. ఈ సందర్భంగా ఆమె రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపింది. రాజు, లక్ష్మణ్, జైరాం, తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ముప్పిడి సైదులు గౌడ్

చౌటుప్పల్ వార్త మిర్రర్: పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డీ సమక్షంలో టీఆర్ఎస్ నుండి ముప్పిడి సైదులు కాంగ్రెస్ లో చేరారు. వారితోపాటు వారి అనుచరులు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీ లో ఆహ్వానించారు.

## నూతన పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయం

### బిసి రాజ్యాధికార సాధన సమితి చౌటుప్పల్ మండల నాయకులు నరేందర్ సాగర్



యాదాద్రి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్. నూతన పార్లమెంట్ కు అంబేద్కర్ గారి పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేయడం గొప్ప విషయం,వారికి కృతజ్ఞతలు తెలిపారు. బిసి రాజ్యాంగ సాధన సమితి నాయకులు నరేందర్ సాగర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చాలా ఉన్నత భావంతో అణిచివేతకు గురైన జాతుల గురించి అతి ఎక్కువగా తపించిన వ్యక్తి. రాజ్యాంగ రచనలో ఆయన భాగం కాకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేది కాదు.రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం పాస్ చేయకపోయినా సరే పార్లమెంట్ తీర్మానంతో రాష్ట్రాల విభజనను ఆమోదించవచ్చని స్పష్టంగా చెప్పిన వ్యక్తి డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్. బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఉండాలని ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్ల ఏర్పాటుచేసి అదేవిధంగా శ్రమజీవులు, సంపద సృష్టికర్తలైన బీ.సీలకు రిజర్వేషన్ ఉండాలని, బీ.సీ లకు హక్కులు, అధికారాలు ఉండాలని భారత రాజ్యాంగంలో 340 ఆర్టికల్ పొందుపర్చినటు వంటి గొప్ప వ్యక్తి,అంబేద్కర్ గారు. అలాంటి వ్యక్తి పేరున నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ గారి పేరు నామకరణ చేయాలని గౌరవనీయులైన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు నిర్ణయించినందున వారికి కృతజ్ఞతలు తెలిపారు. బిసి రాజ్యాధికార సాధన సమితి చౌటుప్పల్ మండల నాయకులు. నరేందర్ సాగర్.

# కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో ఇక్కడ గెలిచిన నాయకులు సమాధానం చెప్పాలి





వార్త మిర్రర్ సెప్టెంబర్ 13 గాజులరామారం మహారాజా గార్డెన్ నుంచి రెండవ రోజు పాదయాత్రను ప్రారంభించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ అంతకుముందు సర్దార్ వల్లభాయ్ పటేల్ కి పూలమాలవేసి నివాళులర్పించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ , బిజెపి జాతీయ నాయకులు మురలీధర్ రావు , స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ బండి సంజయ్, తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపీ మాట్లాడుతూ మంచి ఆలోచనతోనే భారతీయ జనతా పార్టీ ప్రజా సంగ్రామ యాత్ర చేస్తోంది. నీళ్ల నిధులు నియామకాలు అనే ట్యాగ్ లైన్తో తెలంగాణ సాధించుకున్నాం. 1400 మంది అమరుల త్యాగాలతోనే రాష్ట్రం ఏర్పడింది. ఎన్నికలకు ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. కెసిఆర్ ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలను మోసం చేస్తున్నాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఎన్నో సమస్యలను ప్రజలు మాతో చెప్పుకున్నారు. నిలువు నీడలేని పేదలు ఎందరో ఉన్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారో ఇక్కడ గెలిచిన నాయకులు సమాధానం చెప్పాలి ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీ ఏమైంది? నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా.. తన కుటుంబానికి మాత్రమే కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. ఈ ప్రాంత టిఆర్ఎస్ నాయకులు దమ్ముంటే ప్రగతి భవన్ కు పోయి కెసిఆర్ ఇచ్చిన హామీలను ప్రశ్నించాలి? దళితుడుని సీఎం చేశాడా?, దళితులకు మూడెకరాల భూ పంపిణీ, దళిత బంధు హామీ నెరవేర్చాడా? ఇక్కడ వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఏమైంది? కుత్బుల్లాపూర్ ఒక మినీ భారత్ లాంటిది. కుత్బుల్లాపూర్ లో బస్సు డిపో ఏర్పాటు చేస్తానన్న కేసీఆర్ హామీ ఏమైంది? ఇక్కడ మంచినీళ్లలో... మురుగు నీల్లు కలుస్తున్నాయి. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి...మోకాళ్ళ ఎత్తు ప్రవహిస్తున్నాయి. కుత్బుల్లాపూర్ లో భూములు, నాలాలను కబ్జా చేశారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీస సౌకర్యాలు కల్పించని ముఖ్యమంత్రి... ఈ ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏలపై లాఠీ ఛార్జ్ చేసి, కాళ్లు విరగ్గొడుతున్నారు. వీఆర్ఏలు పేదోళ్లు. వాళ్లను కొట్టించడానికి నీకు చేతులెట్లా వచ్చినయ్...మనసులేని దుర్మార్గుడివి. వీఆర్ఏలకు అసెంబ్లీలో నువ్వు ఇచ్చిన హామీలను నెరవేర్చమంటున్నారు కదా... ఎందుకు చేయడం లేదు? వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. పేదోళ్ల రాజ్యం తెలంగాణలో రావాలి. విద్యుత్ బిల్లులను ఇష్టం వచ్చినట్టు పెంచారు. సంవత్సరానికి రూ. 6 వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చే విధంగా...కరెంటు చార్జీలను పెంచారు. విద్యుత్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. పెట్రోలు ధరను తగ్గించడు. ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే భారతీయ జనతా పార్టీ మీ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో కున శ్రీనివాస్ గౌడ్ కేకేఎన్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి నాయకులు, మేడ్చల్ మల్కాజి జిల్లా బిజెపి కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ,గరిగే శేఖర్ ముదిరాజ్, రంగ శ్రీనివాస్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు డి నరసింహ ముదిరాజ్, ఎర్వ వెంకటరమణ ,రమేష్ మంజులూకర్, మోతే శ్రీనివాస్ యాదవ్ ,గండి రాజు యాదవ్, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మునుగోడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పదవినే త్యాగం చేసిన మహానేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి

### జై కేసారం, లింగోటం గ్రామాల నుండి బిజెపిలో భారీగా చేరికలు



చౌటుప్పల్, వార్త మిర్రర్: చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, జై కేసారం, గ్రామాలలో వివిధ పార్టీల నుండి మంగళవారం భారతీయ జనతా పార్టీలో చౌటుప్పల్ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి సాధారంగా చిలుకూరి ప్రభాకర్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నారనే కక్షతో గత మూడున్నర సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు నియోజకవర్గంపై కక్ష సాధింపు ధోరణి చేసిందని మునుగోడు ప్రజల కోసం మునుగోడు అభివృద్ధి కోసం తన పదవి కాలం ఉన్నా కూడా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయడంతో. నియోజకవర్గంలో అర్హులైన వృద్ధులకు నూతన పెన్షన్లు, పలు గ్రామాలలో నూతన రోడ్డు నిర్మాణాలు, ఫీల్డ్ అసిస్టెంట్ గా పనిచేసిన వారిని తిరిగి పనిలో చేర్చుకోవడం, గట్టుపల్ నీ మండలాన్ని ప్రకటించడం, ప్రభుత్వం ఆస్పత్రిలో డయాలసిస్ పరికరాలు మంజూరు చేయడం, లాంటివి అనేకం ఈ నియోజకవర్గంలో అమలు జరిగాయన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేసిన కూడా వాటిని ప్రజలకు రానివ్వకుండా అడ్డుకుంటున్న కేసీఆర్ నియంతృత్వ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని భాజాపా పార్టీలో అనేకమంది చేరుతున్నారని అన్నారు. కెసిఆర్ గడియల రాజ్యానికి అంతం పలకడానికి మునుగోడు ఉప ఎన్నిక వేదిక అయిందన్నారు. మునుగోడులో కాషాయ జెండా ఎగరడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. జెల్ల రమేష్ జెల్ల ఉపేందర్, నరేందర్, కోడి లక్ష్మణ్, బోదాసు అంజయ్య, బోదాసు నరసింహ, సత్తయ్య, తిరుపతి, ఆరుట్ల మహేష్, ఎడ్ల సత్తయ్య, కళ్యాణ్, కంచర్ల భాస్కర్, మల్లం రామకృష్ణయ్య, పందుల నరసింహ, రాజపాక గాలయ్య, అధిక సంఖ్యలో మహిళలు పార్టీలో చేరగా.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ భద్రయ్య ఎంపీటీసీ మందుల శ్రీశైలం, బాజాప రాష్ట్ర నాయకులు దూడల బిక్షం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రెక్కల సుధాకర్ రెడ్డి, పెద్దిటీ బుచ్చిరెడ్డి, మందుల బీరయ్య, మహేందర్, రాగీరు చిరంజీవి, ఢిల్లీ లింగారెడ్డి, మిర్యాల రవి, రాధరపు సత్తయ్య, గంగాపురం గంగాధర్, లింగాల స్వామి, నందగోని పాండు, పల్లె వెంకటయ్య, శివకుమార్ పాల్గొన్నారు.

# లిక్కర్ మాఫియా బాగోతం వైన్స్ యజమానులు ఇజ్రాయిలు కుమ్మక్కై మద్యం ప్రియుల నిలువు దోపిడి




యాదాద్రి వార్త మిర్రర్ : నగరంలో జిల్లా వారిగా ఎన్నో వైన్స్ లు ఒక్క వైన్స్ లో. వైన్స్ యజమానులు ఇజ్రాయిల్ కుమ్మక్కై మద్యం ప్రియులని నిలువుగా దోచుకోవడం ఆనవాతిగా మారింది. ఒక వైన్స్ ఇజ్రాయిల్ కలెక్షన్ నెలకు ?1,80,000 వేలు. వైన్స్ యజమానులకు 50 వేల రూపాయలు ఇస్తూ ఇజ్రాయిల్ మిగతా అమౌంట్ ని ఇజ్రాయిల్ వాడుకుంటున్నారు. వైన్స్ కు వచ్చే ఒక కస్టమర్.. ఉదయం పనికి పోవాలంటే 90 ఎం.ఎల్ వాడాల్సిందే... మధ్యాహ్నం తనకు పని దొరకకపోవడం. ఇంటి సమస్యలు ఏదో ఒక్క. సమస్యలతో మందు తాగడానికి వచ్చిన మందు ప్రియులను ఇజ్రాయిల్ బలవంతంగా 10 పాత్రక వసూలు చేస్తున్నారు గంటకొక ఇజ్రాయిల్ వైన్స్ లోకి వచ్చి ప్రతి కస్టమర్ దగ్గర బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు దీనికి కారణం వైన్స్ యజమానులే.. వాళ్లకు రావాల్సింది తీసుకొని వాళ్లని విచ్చలవిడిగా సిట్టింగ్ రూమ్ లోకి పంపిస్తున్నారు.. మద్యం ప్రియులు ఈ విషయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు క్వాటర్ తాగాలనుకున కస్టమర్ ఒక. అర గంట సిట్టింగ్లో ఉండాల్సి వస్తుంది. అర గంటలో నలుగురు ఇజ్రాయిల్ వస్తారు. వచ్చిన ప్రతివారికి పది రూపాయలు ఇవ్వాల్సి వస్తది కస్టమర్ తాగేది 80 రూపాయల క్వార్టర్ 20 రూపాయల స్టఫ్ వాటర్ హిజ్రాలకు ఇచ్చేది 60 రూపాయలు మద్యపాన లబోదిబోమని మొత్తుకుంటున్నారు ఈ విషయాలని బయట చెప్పుకోలేరు మనసులో పెట్టుకోలేదు.... ఇది నిజం.! ఈ దోపిడీకి పరిష్కారం ఏమిటి అని మద్యం ప్రియులు ఆలోచిస్తున్నారు. ఇదంతా లిక్కర్ మాఫియా. బాగోతం !.



## కోహినూర్ వజ్రం పూరీ జగన్నాథుడిదే!

భువనేశ్వర్, సెప్టెంబర్ 13: బ్రిటన్ రాజవంశం ఆధీనంలో ఉన్న కోహినూర్ వజ్రం ఒడిశాలోని పూరీ జగన్నాథుడిదేనని ఓ సంస్థ పేర్కొంటున్నది. ఆ వజ్రాన్ని యూకే నుంచి పూరీ ఆలయానికి తీసుకొచ్చేందుకు మధ్యవర్తిత్వం నడపాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరింది. కాగా, క్వీన్ ఎలిజబెత్-2 మృతితో బ్రిటన్ రాజుగా చార్లెస్ సింహాసనాన్ని అధిష్టించారు. దీంతో నిబంధనల ప్రకారం 105 క్యారెట్ల కొహినూర్ వజ్రం చార్లెస్ సతీమణి క్వీన్ కెమెల్లాకు చెందనున్నది.

# అమ్మకానికి ఏఐ సబ్సిడరీలు!

### బిడ్డింగ్‌లో ఆహ్వానించే యోచనలో సర్కార్




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 13: నరేంద్ర మోదీ సర్కార్ ఏ ప్రభుత్వరంగ సంస్థను వదలడం లేదు. అన్నింటినీ ప్రైవేట్ పరం చేయడానికి కసరత్తును వేగవంతం చేసింది. ఇప్పటికే లాభాల్లో నడుస్తున్న సంస్థలను అమ్మేసిన సర్కార్..తాజాగా ఎయిర్ ఇండియా అనుబంధ సంస్థలపై కన్ను పడింది. వీటిని ఎయిర్ ఇండియా మాదిరిగానే ప్రైవేట్ సంస్థలకు అప్పచెప్పాలని తీవ్రస్థాయిలో కసరత్తు చేస్తున్నది. అప్పుల్లో కూరుకుపోయిన ప్రభుత్వరంగ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియాను తక్కువకే టాటా సన్స్ గ్రూపునకు విక్రయించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎయిర్ ఇండియాకు నాలుగు అనుబంధ సంస్థలైన ఏఐఏటీఎస్ఎల్, అలయెన్స్ ఎయిర్, ఏఐఈఎస్ఎల్, హెచ్‌సీఐలు ఉన్నాయి. వీటితోపాటు బర్డ్ గ్రూపు, సెలెబి ఏవియేషన్, ఐ స్క్వేర్డ్ క్యాపిటల్ అనే సంస్థలు కూడా ఉన్నాయి. వీటిని మాత్రం ఏఐఏటీఎస్ఎల్ కొనుగోలు చేయాలని చూస్తున్నది.

**ప్రత్యేక రోడ్డుషో**

ఎయిర్ ఇండియా సబ్సిడరీ సంస్థలను విక్రయించే ఉద్దేశంలో భాగంగా పెట్టుబడిదారులను ఆకట్టుకోవడానికి ప్రత్యేక ప్రణాళికను రచిస్తున్నది. ఎయిర్ ఇండియా నాలుగు అనుబంధ సంస్థలతోపాటు మరో మూడు చిన్న స్థాయి సంస్థలపై ప్రైవేట్ పరం చేయడానికి ప్రత్యేక రోడ్డు షోలు నిర్వహిస్తున్నట్లు, ఈ విక్రయ ప్రతిపాదనకు సంబంధించి క్యాబినెట్ అనుమతి కూడా లభించిందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు మీడియాకు తెలిపారు.




# కోహ్లీ ఖాతాలో మరో రికార్డు..
# ఆ ఘనత సాధించిన ఒకే ఒక్కడు!

న్యూఢిల్లీ: రికార్డుల రారాజు విరాట్ కోహ్లీ ఖాతాలో మరో రికార్డు వచ్చి చేరింది. మూడేళ్ల తర్వాత ఫామ్‌లోకి వచ్చి సెంచరీ సాధించిన ఉత్సాహంలో ఉన్న కోహ్లీ.. తాజాగా సోషల్ మీడియాలోనూ తనకు తిరుగులేదని నిరూపించాడు. పేలవ ఫామ్‌తో సతమతమవుతూ సామాజిక మాధ్యమాల్లోనూ విమర్శలు ఎదుర్కొన్న ఈ రన్ మెషీన్ అదే సోషల్ మీడియాలో అత్యంత అరుదైన ఘనత సాధించాడు. ట్విట్టర్‌లో 50 మిలియన్ల మంది ఫాలోవర్లు కలిగిన తొలి క్రికెటర్‌గా సరికొత్త రికార్డును తన పేర రాసుకున్నాడు. ప్రపంచంలోనే అత్యధికమంది ఫాలో అవుతున్న క్రికెటర్‌గా రికార్డులకెక్కిన 33 ఏళ్ల కోహ్లీకి ఇన్‌స్టాగ్రామ్ లో 211 మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఫలితంగా ఇన్‌స్టాలో అత్యధికమంది ఫాలోవర్లు కలిగిన మూడో అథ్లెట్‌గా ఘనత సాధించాడు. అతడి కంటే ముందు క్రిస్టియానో రొనాల్డో (476 మిలియన్లు), లియోనల్ మెస్సీ (356 మిలియన్లు) ఉన్నారు. అలాగే, కోహ్లీకి ఫేస్‌బుక్‌లో 49 మిలియన్లకు పైగా ఫ్యాన్స్ ఉన్నారు. సామాజిక మాధ్యమాల్లో అతడిని అనుసరిస్తున్న వారి సంఖ్య మొత్తంగా 310 మిలియన్లు దాటింది. ఇటీవల ముగిసిన ఆసియాకప్‌లో కోహ్లీ రెండు అర్ధ సెంచరీలు, ఓ సెంచరీ సాధించాడు. ఈ టోర్నీలో భారత్ తరపున అత్యధిక స్కోరు సాధించిన ఆటగాడు కోహ్లీనే. అలాగే, టోర్నీలో రెండో అత్యధిక వ్యక్తిగత స్కోరు కూడా కోహ్లీ పేరునే నమోదైంది. ఆసియా కప్‌లో కోహ్లీ సాధించిన సెంచరీ అతడి కెరియర్‌లో 71వది. నవంబరు 2019 తర్వాత ఇదే మొదటిది.






# అలా స్ఫూర్తినివ్వడంలో నా భర్త ఎప్పుడూ ఆగిపోలేదు: ప్రియాంకా రైనా

భారత క్రికెట్ చరిత్రలో సురేశ్ రైనాకు ప్రత్యేక పేజీ ఉంటుంది. మిడిలార్డర్‌లో జట్టుకు వెన్నెముకగా నిలిచి విజయాలను సాధించి పెట్టాడు. అలాగే భారత టీ20 లీగ్‌లోనూ చెన్నై జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. కెప్టెన్ ధోనీ తర్వాత అక్కడి అభిమానులకు దగ్గరైన వ్యక్తి సురేశ్ రైనా. 'చిన్న తలా'గా పిలుచుకొనే రైనా రెండేళ్ల కిందట అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా వారం రోజుల కిందట క్రికెట్‌కే వీడ్కోలు చెప్పేశాడు. దీంతో ఇక దేశీయ క్రికెట్ సహా ఏ లీగుల్లోనూ రైనా ఆడే అవకాశం లేదు. ఈ క్రమంలో సురేశ్ రైనాకు సంబంధించిన పలు విషయాలను అతడి సతీమణి ప్రియాంకా చౌదరి రైనా ఓ ఛానెల్ ఇంటర్వ్యూలో వెల్లడించారు.


షరతులు లేకుండా మద్దతుగా నిలిచే సురేశ్ రైనా వ్యక్తిత్వం గురించి ఎలా చెప్పాలో అర్థం కావడం లేదని ప్రియాంక వ్యాఖ్యానించారు. మాజీ బ్యాంక్ ఉద్యోగి, ఇంజినీర్ అయిన ప్రియాంక ప్రస్తుతం ఎంటర్‌ప్రెన్యూర్‌గా కొనసాగుతున్నారు. గ్రేసియా రైనా ఫౌండేషన్ (జీఆర్ఎఫ్) సహకారంతో చిన్నారుల ఉత్పత్తులను 'మాతే' బ్రాండ్‌తో మార్కెట్లోకి తీసుకొచ్చారు. కరోనా మహమ్మారి సమయంలో తన ఇద్దరు పిల్లల సంరక్షణతోపాటు 'మాతే' సంస్థను నడిపిస్తూ చాలా ఇబ్బందులు పడినట్లు గుర్తు చేసుకున్నారు. అదే సమయంలో సురేశ్ రైనా మేనేత్త కుటుంబం హత్యకు గురైన విషయం తెలిసిందే.

మానసికంగా తాను ఎంతో దృఢంగా ఉన్నప్పటికీ క్లిష్ట సమయాల్లో సురేశ్ రైనా మద్దతుగా నిలిచాడని తెలిపారు. "ఓ భర్తగా, ఓ తండ్రిగా బేషరతుగా మద్దతు ఇచ్చే సురేశ్ రైనా గురించి ఏం చెప్పను? కుటుంబం కోసం ముందుంటాడు. భాగస్వామి, తండ్రిగా స్ఫూర్తి నింపడంలో ఎప్పుడూ ఆగిపోడు. అలాగే ఎవరి వివాహ బంధంలోనైనా వచ్చే మనస్పర్థలను పరిష్కరించుకొనేందుకు ఏకైక మార్గం 'కూర్చొని మాట్లాడుకోవడమే'. మీలోని భావాలను వ్యక్తపరచడం, ఆలోచనలను పంచుకోవడం, అవతలివారు చెప్పే దానిని వినడం వంటివి పరస్పర ప్రేమతో బంధాలను కొనసాగించడానికి సహాయపడతాయి" అని ప్రియాంక వివరించారు.



# కేఎల్ రాహుల్.. అతిగా ఆలోచించొద్దు
## భారత మాజీ సారథి


శస్త్రచికిత్స అనంతరం దాదాపు నెల రోజుల తర్వాత జింబాబ్వేతో మూడు వన్డేల సిరీస్‌కు వెళ్లిన టీమ్ఇండియా వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు రెండు మ్యాచుల్లోనే బ్యాటింగ్ చేసే అవకాశం వచ్చింది. అయితే రాహుల్ (1, 30) బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. గాయం నుంచి కోలుకుని వచ్చాక కాస్త కుదురుకునేందుకు సమయం పడుతుందిలే అనుకొని అభిమానులు వేచి ఉన్నారు. అయితే ఆసియా కప్‌లో ఐదు మ్యాచ్‌లను ఆడిన కేఎల్ రాహుల్ కేవలం 132 పరుగులు మాత్రమే చేశాడు. అదీ రోహిత్ శర్మ (133) కంటే ఒకే ఒక పరుగు తక్కువ కావడం గమనార్హం. రోహిత్ శర్మ పవర్‌ప్లేలో ధాటిగా ఆడేందుకు యత్నించి పెవిలియన్‌కు చేరాడు. కానీ రాహుల్ మాత్రం క్రీజ్‌లో కుదురుకొని కూడా ఆత్మవిశ్వాసంతో ఆడలేకపోయాడు. వచ్చే టీ20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన జట్టులో రాహుల్ స్థానం సంపాదించాడు. అయితే ఫామ్‌తో ఇబ్బందిపడుతున్న రాహుల్ ఎలా రాణిస్తాడనేది మిలియన్‌డాలర్ల ప్రశ్న..! అయితే ఒక్కసారి కుదురుకుంటే భారీ ఇన్నింగ్స్‌లను ఆడగల సత్తా రాహుల్ సొంతం. భారత టీ20 లీగ్ గత రెండు సీజన్లలో అద్భుతంగా రాణించాడు. ఈ క్రమంలో రాహుల్‌కు టీమ్ఇండియా మాజీ కెప్టెన్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ (క్రిష్) మద్దతుగా నిలిచాడు. అలాగే ప్రపంచకప్ తుది జట్టులో మహమ్మద్ షమీ ఉండాలని సూచించాడు. "కేఎల్ రాహుల్ నీ సహజసిద్ధమైన ఆట ఆడు. అతిగా ఆలోచించకు. ఇక భారత టీ20 జట్టులో హర్షల్ పటేల్ స్థానంలో మహమ్మద్ షమీ ఉండాల్సింది. అతడు తమ దృష్టిలో లేడని సెలక్షన్ కమిటీ చెప్పడం ఏంటో నాకైతే తెలియట్లేదు" అని క్రిష్ తెలిపాడు. షమీని ప్రధాన జట్టులోకి కాకుండా స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపిక చేసిన విషయం తెలిసిందే.






# నేనైతే ఇద్దరు కీపర్లనూ ఆడిస్తా!
## భారత జట్టుపై సునిల్ గావస్కర్

అక్టోబర్ 16 నుంచి ఆసీస్ వేదికగా ప్రారంభమయ్యే టీ20 ప్రపంచకప్ కోసం భారత్ జట్టును ప్రకటించారు. ఈ టీమ్‌లోకి సంజూ శాంసన్‌ను తీసుకోకపోవడం.. అంతగా రాణించని రిషభ్ పంత్, దీపక్ హుడాలకు స్థానం కల్పించడంపై విమర్శలు వస్తున్నాయి. అయితే, భారత టీ20 లీగ్ గత సీజన్‌లో అద్భుత ఫినిషర్‌గా పేరొందిన టీమ్ ఇండియా సీనియర్ ఆటగాడు దినేశ్ కార్తిక్‌ను ఎంపిక చేయడం బీసీసీఐ తీసుకున్న మంచి నిర్ణయాల్లో ఒకటని ప్రశంసలు దక్కుతున్నా.. అతడిని తుది జట్టులో ఆడిస్తారో లేదోననే సందేహం వెంటాడుతోంది. ఎందుకంటే తాజాగా ఆసియా కప్‌లోనూ కార్తిక్‌ను తీసుకొని కేవలం ఒక్క మ్యాచ్‌లోనే ఆడించారు. ఎక్కువగా రిజర్వ్ బెంచ్‌కే పరిమితం చేసిన విషయం తెలిసిందే. అందుకే కార్తిక్‌ను తుది జట్టులోకి తీసుకోవాలని డిమాండ్లు వస్తున్న వేళ.. టీమ్ఇండియా క్రికెట్ దిగ్గజం సునిల్ గావస్కర్ కూడా ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేయడం విశేషం.



కొన్ని రిస్కులు తీసుకోవాల్సిందే.. మెగా ఈవెంట్‌లో విజయం సాధించాలంటే కొన్ని రిస్కులు చేయాల్సిన అవసరం ఉందని గావస్కర్ పేర్కొన్నాడు. తాను సారథి అయితే వచ్చే ప్రపంచకప్‌లో రిషభ్ పంత్‌తోపాటు దినేశ్ కార్తిక్‌కు తుది జట్టులో స్థానం కల్పిస్తానని తెలిపాడు. "నేను రిషభ్ పంత్, దినేశ్ కార్తిక్‌లను తుది జట్టులో ఆడిస్తా. పంత్ ఐదో స్థానంలో.. హార్దిక్ పాండ్య ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపిస్తా. అవసరమైతే వీరిద్దరి స్థానాలను అటుఇటు మారుస్తా. ఇక దినేశ్ కార్తిక్‌ను లోయర్ ఆర్డర్‌లో ఏడో స్థానంలో ఆడిస్తా. హార్దిక్ కాకుండా మరో నలుగురు కీలక బౌలర్లను తీసు కుంటా. మెగా ఈవెంట్‌లో రిస్క్ తీసుకోకపోతే విజయాలను సాధించడం కష్టం. అన్ని విభాగాల్లోనూ దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటేనే ఫలితం అనుకూలంగా వస్తుంది" అని గావస్కర్ వివరించాడు.

**బౌలింగ్ దళం బలోపేతం..:** గాయాల నుంచి కోలుకొని జస్ప్రీత్ బుమ్రా, హర్షల్ పటేల్ జట్టులోకి రావడం శుభపరిణామమని సునిల్ తెలిపాడు. బౌలింగ్ దళం బలంగా మారే అవకాశం ఉందని పేర్కొన్నాడు. "ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన జట్టు బాగుంది. సమతూకంగా ఉన్నట్లు అనిపిస్తోంది. అందుకే ఈసారి టీమ్ఇండియా ప్రపంచకప్‌ను గెలిచే అవకాశం ఉందని భావిస్తున్నా. ఆసియా కప్‌లో జరిగిందంతా భారత్‌కు ఓ హెచ్చరిక. అయితే, వరల్డ్ కప్‌తో టీమ్ఇండియా తిరిగి వస్తుందని బలంగా నమ్ముతున్నా. బీసీసీఐ ఎంపిక చేసిన జట్టుకు మనమంతా మద్దతుగా నిలవాలి. ఆసియా కప్‌లో సరైన బౌలింగ్ దళంతో బరిలోకి దిగలేకపోయాం. బుమ్రా, హర్షల్ పటేల్ లేని లోటు స్పష్టం కనిపించింది. అయితే, ప్రపంచకప్ జట్టులోకి రావడం శుభపరిణామం. లక్ష్యాలను కాపాడుకోవడంలో వీరిద్దరూ కీలక పాత్ర పోషిస్తారు" అని గావస్కర్ వెల్లడించాడు. అక్టోబర్ 23న పాకిస్థాన్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది.



# సిరాజ్ పాంచ్ పటాకా

లండన్: కౌంటీ క్రికెట్‌లో భారత పేసర్ మహ్మద్ సిరాజ్(5/82) అదరగొట్టాడు. కౌంటీ చాంపియన్‌షిప్‌లో తొలిసారి వార్విక్‌షైర్ తరపున ఆడుతున్న సిరాజ్ సోమర్‌సెట్‌తో పోరులో అయిదు వికెట్లు పడగొట్టి భళా అనిపించాడు. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ ఈ హైదరాబాదీ స్వింగ్ బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్ల భరతం పట్టాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ కీలక వికెట్లు పడగొట్టాడు. కౌంటీల్లో ఆడుతున్నది తొలిసారి అయినా.. అనుభవజ్ఞుడిలా రాణించాడు. దీంతో సిరాజ్ దెబ్బకు తొలుత బ్యాటింగ్‌కు దిగిన సోమర్‌సెట్ రెండో రోజు 219 పరుగులకు ఆలౌటైంది. అంతకుముందు 182 పరుగులు చేసిన వార్విక్‌షైర్ రెండో రోజు మరో 37 పరుగులు జోడించి తొలి ఇన్నింగ్స్ ముగించింది. లూయిస్ గ్రెగరీ(60), సాజిద్‌ఖాన్(53) అర్ధ సెంచరీలతో రాణించారు.



ఆసియా కప్ దక్కించుకున్న శ్రీలంక ఆటగాళ్లకు స్వదేశంలో ఘన స్వాగతం లభించింది. ఆ దేశ క్రీడా మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో బండారనాయకే అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి క్రికెటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డబుల్ డెక్కర్ బస్సుపై కూర్చోబెట్టి ఊరేగించారు. వారంతా తాము సాధించిన కప్పును ప్రజలకు చూపిస్తూ ముందుకు సాగారు. దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ.. పట్టుదలతో కప్పు సాధించడం పట్ల లంకేయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# వినేశ్‌కు నిరాశ



బెల్‌గ్రేడ్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగట్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. మంగళవారం జరిగిన మహిళల 53కిలోల బౌట్‌లో వినేశ్ 0-7 తేడాతో ఖులాన్ బత్కుయగ్(మంగోలియా) చేతిలో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఇటీవలి బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌లో పసిడి పతకంతో మెరిసిన వినేశ్ స్థాయికి తగ్గ ఆటతీరును కనబర్చలేకపోయింది. బౌట్ మరికొద్ది సేపట్లో ముగుస్తుందనగా పట్టు కోల్పోయిన ఫోగట్ మూల్యం చెల్లించుకుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038